
సముద్రాలలో మాట్లాడుతున్న తొడితెల సతీశ్‌కుమార్


సముద్రాలలలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న సతీశ్‌కుమార్

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- వొడితెల సతీశ్‌కుమార్
- బ్రహ్మరథం పట్టిన మహిళలు
- మంగళ హారతులతో ఘన స్వాగతం

కోహెడ, నవంబర్ 19 : మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని, మరోమారు ఆశీర్వదించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ కోరారు. ఆదివారం మండలంలోని సముద్రాల నాగసముద్రాల బత్తులవానిపల్లి, బస్వాపూర్, ఆరెపల్లి, పోరెడ్డిపల్లి, గుండారెడ్డిపల్లి గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోయ తుమ్మెద, ఎల్లమ్మ వాగుల్లో చెక్‌డ్యామ్‌లు నిర్మించి సాగునీటి కొరత లేకుండా చేశామన్నారు. పలు గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కొక్కుల కీర్తి, జడ్పీటీసీ నాగరాజు శ్యామల, ప్యాక్స్


సముద్రాలలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, జిల్లా నాయకులు నాగరాజు మధుసూదన్‌రావు, కొక్కుల సురేశ్, కర్ర రవీందర్, తిప్పారపు శ్రీకాంత్, పిల్లి మాధవి, పూల విజయ, కన్నం లక్ష్మి, రాజు, కొడముంజ మల్లవ్వ, బానోత్ సరోజన, ఎడబోయిన సత్తయ్య, తిరుపతిరెడ్డి, కనకయ్య, అశోక్‌రెడ్డి, జాలిగాం శంకర్, నాగరాజు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

- ఉద్యమ పార్టీకి అండగా నిలవాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్
- బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

అక్కన్నపేట, నవంబర్ 19 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని రేగొండకు చెందిన 65మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలోని కన్నారం గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే తనయుడు, బీఆర్ఎస్ యువ నేత వొడితెల ఇంద్రనీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమ పార్టీకి అండగా నిలుస్తున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఓట్లు వేయకూడదన్నారు. ప్రతిపక్షాలకు ఓట్లు వేస్తే తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధి, సం క్షేమం వందేండ్లకు వెనక్కి వెళ్తుతున్నదన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగమన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కలిసి, మెలిసి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భూక్యా మంగ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, నాయకులు పెండెల ఐలయ్య, వేముల శ్రీనివాస్, మూల సూర్యారెడ్డి, గంగాధరి రాజయ్య పాల్గొన్నారు.

# సతీశ్‌కుమార్‌తోనే అభివృద్ధి సాధ్యం

- గారడీతో మాయ చేస్తున్న ప్రతిపక్షాలు
- బీఆర్ఎస్ యువనేత ఇంద్రనీల్
- 150 మంది పార్టీలో చేరిక

వేలేరు, నవంబర్ 19: హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌తోనే సాధ్యమని, ప్రతిపక్షాలు గారడీ చేస్తూ ప్రజలను మాయ చేస్తున్నాయని ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్ తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత వొడితెల ఇంద్రనీల్ అన్నారు. మండలంలోని కన్నారంలో సర్పంచ్ మార్క మల్లిక ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నారం, ఇచ్చులపల్లి నుంచి సుమారు 150 మంది ఇంద్రనీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని, తర్వాత ప్రజా సమస్యలను వారు పట్టించుకోరని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాల మాటలు నమ్మకుండా ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి సతీశ్‌కుమార్‌ను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకుడు మార్క రాజు యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇంద్రనీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు


మల్లంపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ భూక్యా మంగ తదితరులు

# బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి

## ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ భూక్యా మంగ

అక్కన్నపేట, నవంబర్ 19: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని జడ్పీటీసీ భూక్యా మంగ అన్నారు. ఆదివారం మండలంలోని మల్లంపల్లి, మోత్కులపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో ఆమె స్థానిక బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మల్లంపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాట్లాడుతూ...కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు 3 గంటల పాటు ఇస్తున్నదన్నారు. బీజేపీకి అధికారం ఇస్తే కులాల మధ్య చిచ్చు పెట్టి ఆగం చేస్తున్నదన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదన్నారు. ఎన్నికలప్పుడే వచ్చి పోయే పార్టీలను నమ్మితే మోసపోయి గోసపడుతామన్నారు. 60 ఏండ్లలో ప్రతిపక్ష పార్టీలు చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ తొమ్మిదేండ్లలో చేసి చూపించిందన్నారు. అభివృద్ధి నిరంతరంగా కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలన్నారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ రెండు పర్యాయాలు ఎమ్మెల్యే విశేష సేవలందించారని కొనియాడారు. నియోజకవర్గానికి పుష్కలంగా నిధులు తీసుకువచ్చారన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా లక్షా ఆరువేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. మెట్ట ప్రాంతం సస్యశ్యామలంగా మారనున్నదన్నారు.

# కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి


హుస్నాబాద్ పట్టణం ఐదోవార్డులో ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 19 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతిపక్షాల మాటలకు ఎవరూ మోసపోవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్

భీమదేవరపల్లి, నవంబర్ 19: బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని గాంధీనగర్ ఎస్సీకాలనీలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీశ్‌కుమార్‌ను రెండుసార్లు గెలిపిస్తే శక్తివంచన లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా పింఛన్లు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఆసరా పింఛన్లతోపాటు డయాలసిస్ రోగులకు సైతం పింఛన్లు అందిస్తున్నారని గుర్తు చేశారు. పేదలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ పథకాలు, రైతులు, ప్రజల కోసం మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతుబీమా పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. భారీ ప్రాజెక్టులు నిర్మించి 365 రోజులు నీళ్లు ఉండేలా చెరువులను నింపుతున్నారని కొనియాడారు. ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తున్న ఏకైన ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. సమావేశంలో సర్పంచ్ తాళ్లపల్లి తులసమ్మ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పొలాల తిరుపతి, నాయకులు గడ్డం వెంకన్న, తాళ్లపల్లి కుమార్, ముంజ స్వప్న, తూముల రజిత, తాళ్లపల్లి ఆశీర్వాదం, రాజయ్య, కుమార్, మందస్వామి, మహిళలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సుధీర్‌కుమార్